

# మాయ భ్రమ

అందే రామారావు

ఆశలు, ఆశయాలు అంతరించిన వృద్ధులన్నా — పాపపుణ్యాలు, కోపతాపాలు, పాలుపోసుకోని పసివాళ్ళన్నా నాకు చిన్నప్పట్నుంచి యిష్టం. ఎప్పుడూ నాకు వాళ్ళే నేస్తాలు.

ఆరేళ్ళ క్రితం — భీమవరం కాలేజిలో చదువుకునేటప్పుడు, సపోటా తోటలో — కాంతమ్మ గారింట్లో అద్దెకుండేవాణ్ణి.

ఆవిడ భర్త సరసయ్య — ఒకషావుకారు గారి కిరాణాకొట్లో పనిచేస్తుండే వారు.

నిజం చెప్పాలంటే నాకు ఆయనంటే ఏమాత్రం గౌరవం వుండేదికాదు. అసలి వాళ్ళది అంతంతమాత్రం బ్రతుకు. దానికితోడు రోజూ ఆయన రాత్రి పది పదకొండు గంటల ప్రాంతంలో తప్ప త్రాగి యింటికి వచ్చేవారు.

కొంతమంది త్రాగినా మన్నుతిన్న పాముల్లా కదులు — మెదులూ లేకుండా పడివుంటారు. ఏదో 'గుడ్డిలో మెల్ల' వాళ్ళు కాస్త నయం. సరసయ్యగారు అలా కాదు. తొలకరి చినుకుల్లో బెకబెక మంటున్న బొదురుకప్పలా ఒకటే వాగుడు — ప్రతి రాత్రి భార్యను తిట్టడం — గొడ్డును బాదినట్టు బాదడం ఆయనకు అలవాటై పోయింది.

ఒకోసారి నాకు చిరాకు పుట్టుకొచ్చేది. ఆ యిల్లు వదలి వేరేచోటుకు వెళ్ళిపోదామనుకునే వాణ్ణి. కానీ — ఎప్పుడూ 'తమ్ముడూ—తమ్ముడూ' అంటూ ఆప్యాయత చూపించే కరుణామయి కాంతమ్మ గారిని చూస్తే జాలి పుట్టుకొచ్చేది. అందుకే ఆ యిల్లు వదలలేక పోయాను.

పరీక్షల సమయాల్లో ఆయన గొడవ భరించలేక స్నేహితుల రూముకు వెళ్ళి చదువుకునే వాణ్ణి.

సరసయ్యగారైనా రాత్రుళ్ళు త్రాగిన మైకంలో ఎంత రాక్షసంగా ప్రవర్తించినా, తెల్లవారేసరికి ఎంతో మర్యాదగా, పెద్దమనిషి తరహాగా మాట్లాడేవారు.

ఆయన భార్యను కొడుతూవుంటే చాలాసార్లు నేను వెళ్ళి ఆపుజేసే వాణ్ణి.

ఒకనాడు చేతికందిన కత్తిపీటతో భార్యను కొడితే ఆవిడకు చేతిమీద అంగుళం లోతుకు తెగిపోయి రక్తం చిమ్ముకొచ్చింది. అదిచూసిన నేను కోపం ఆపుకోలేక ఆయనపై చేయిచేసుకు — న్నాను.

అంత బాధలోనూ, భర్తపై చేయి చేసుకున్నందుకు ఆవిడ, కోపంతో నన్ను మందలించింది. నాకు వొళ్ళు మండింది. పతివ్రతలా ఆవిడ అలా పడివున్నందుకే ఆయన అలా తయారయ్యాడని మనసులోనే మూలుక్కున్నాను.

మర్నాడు కాంతమ్మగారు నా గదిలోకొచ్చి, 'తమ్ముడూ...ఆయన్ని కొడితే చూడలేక కోపంతో నీ మనసు కష్టపెట్టాను. నన్ను క్షమించవూ' అంది.

జాలిగొలిపే ఆమె దీనవదనం చూసి నా మనసు చెప్పరాని వేదనతో మెలితిరిగి పోయింది.

* * *

ఆవేళ ఆదివారం కాలేజికి సెలవు.

ఉదయమేలేచి, సపోటా తోటకు గాయులం రోడ్డుకు మధ్యనున్న కాలువలో స్నానంచేసి వచ్చాను. పట్టణానికి దూరంగా వుంది గనుక ఆ ప్రాంతం నిర్జనంగానూ, ప్రశాంతంగానూ ఉండేది.

ఇంటి బయట నుయ్యివున్నా స్నానానికి

ఆకాలువకే వెళ్ళేవాడ్ని. పల్లెటూర్లో పుట్టి పెరిగినవాణ్ణి గనుక, ప్రకృతి శోభకు పరవశించడం నాలో బాగా జీర్ణించుకు పోయింది.

'మావయ్యగారూ, నేనూ వస్తాను బజారుకు' అంటూ వచ్చింది కమల.

'పద, వెళ్దాం.' అన్నాను. ముఖానికి మోచార్కు పౌడరు పట్టిస్తూ.

'నేను రెడీయే. మీదే ఆలస్యం. అర గంటనుంచి చూస్తున్నాను, యింకా తెమలలేదు మీ అలంకరణ. ఆడపిల్లలే నయం,' అంది కొంటెగా.

జవాబుగా నవ్వి వూరుకున్నాను.

అన్నట్టు, కమలగురించి చెప్పలేదు కదూ. కాంతమ్మగారికి లేకలేక పుట్టిన ఒక్కగా నొక్క పిల్ల కమల. పదకొండు లేక పన్నెండు సంవత్సరాల వయసుంటుంది.

ఎర్రగా — బొద్దుగా — ముద్దుగా వుంటుంది.

నా దగ్గర బాగా చనువు ఎక్కువ. ఆదివారం వస్తే నన్ను విడిచిపెట్టేది కాదు. బజారుకెళ్ళినా సినిమా కెళ్ళినా నాతోపాటే వచ్చేది.

ఆవేళ బజారు కెళ్ళి, సిమెంటు రోడ్డునవున్న 'శంకర్—కేఫ్'లో వేడి వేడి పుల్లపెసరట్టు తిని బయట కొచ్చాం.

'సార్, బూట్లు పాలిష్ చేయమంటారా?' అంటూ వెనకనుంచి ముందు కొచ్చి నిలబడ్డాడు ఒక కుర్రవాడు.

'వద్దురా'

'చెర్రీబ్లాసమ్ పాలిష్సార్' అన్నాడు రెట్టిస్తూ.

'ఏ మార్కయినా వద్దురా. నాబూట్లే అవసానదశలోవుంటే యింకా వాటికి పాలిష్ ఏమిటి!' అన్నాను నా బూట్లవైపు చూస్తూ.

కమల ముసిముసిగా నవ్వుకుంది.

'క్రీమ్ పాలిష్సార్ చూసుకుంటే మీనీడ కనిపిస్తుందండి' అంటూ వెంటబడ్డాడు

కొట్టిన రాయిలా మాట్లాడకుండా నడుస్తున్నాను.

'పోనీ చేయించుకోండి వదిపైసలు వాడికిచ్చినట్టుంటుంది అంతమాత్రాన మీ ఎస్టేట్లేం తరిగిపోవుగ!' అంది కమల.

'సరే తీసుకో' అంటూ బూట్లు తీసి వాడికిచ్చి, రోడ్డుకు ప్రక్కగా నిలబడ్డాం.

అప్పుడు పాలిష్ చేస్తున్న కుర్రాణ్ణి పరీక్షగా చూశాను. మాసిపోయిన గళ్ళ బనీను. అంతకన్నా మాసిపోయిన కాకి నిక్కరు తొడిగాడు. నిక్కరు వదులుగా ఒకకాలు చిరిగిపోయి వుంది. బహుశా ఎవరో యిచ్చినదై వుంటుంది. దైన్యంగా వున్నవాడికళ్ళు, చిన్న చిన్న గోతుల్లో వేసిన గాజుముక్కల్లా ఉన్నాయి.

అటుప్రక్క, ఆదివారపు బజారునుంచి ఐదారు రెండెడ్ల బళ్ళు, పెద్ద పెద్ద సినిమా పోస్టర్లు అంటించిన బోర్డులతో గందరగోళంగా వస్తున్నాయి. ముందున్నబండిలో యిద్దరు కుర్రాళ్ళు 'లవ—కుశుల' వేషాలతో నిలబడివున్నారు. బండిలోపల బ్యాండు మేళం 'ఘల్లు ఘల్లు ఘల్లు ఘల్లు—గజ్జల సంగీతం, మువ్వలచిందు—హుషారు పసందు... పాట వాయిస్తున్నారు. రెండవ బండిలో ధమర్బాణధారులైన రామలక్ష్మణులు నిలబడివున్నారు.

'ఏవండి, ఈవేళ 'లవ—కుశ' సినిమాకు వెళ్దామండి' అంది కమల.

'వెళ్దాంలే' అంటూ పాలిష్ చేసిన బూట్లు తొడుక్కుని కుర్రాడికి ఓపావలా యిచ్చి ఇంటికి బయలుదేరాం.

* * *

ఒక రోజున నేను కాలేజినుండి యింటికి తిరిగి వచ్చేసరికి సాయంత్రం ఐదు గంటలయింది.

సాయంకాలపు నీ రెండలో, ఇంటి ముందున్న సపోటాచెట్టు నీడలో కూర్చుని, కమల చేయిచూపించి జోస్యం చెప్పించుకుంటోంది.

జోస్యుడు కాషాయపు అంగవస్త్రాల కట్టాడు. తలకు పెద్ద పెద్ద పక్షి ఈకలు రెండు బిగించి కట్టాడు. ఒంటి నిండా విభూది పూసుకున్నాడు. తుప్పు పట్టిన ఈటెఒకటి ప్రక్కన పెట్టుకు కూర్చున్నాడు.

నేను దగ్గరకు వచ్చేసరికి 'జెర్రి గొడ్డులా ఉంది తల్లో—నీ చేతిలో ధన రేఖ లచ్చలు లచ్చలు సంపాదిస్తావు' అంటున్నాడు.

నన్ను చూడగానే వాడిముఖం భయంతో నల్లబడింది నేను నవ్వుకుంటూ లోపలకు వెళ్ళిపోయాను.

తరువాత కమల నా గదిలోకివచ్చి.

'ఏమిటి మావయ్యా నవ్వుతున్నారు' అంటూ అడిగింది.

'అబ్బే ఏంలేదు. అది సరేగాని ఇంతకూ ఏం చెప్పాడు త్రికాలవేది?'

'బాగానే చెప్పాడండి నావన్నీ లక్షణమైన రేఖలని. అదృష్టజాతకురాలననీ చెప్పాడు.

'ఏ ఊరివాడు?' అని అడిగాను కుతూహలంగా.

'వాళ్ళకు ఒక వూరేమిటండీ బుుషీకేశం, బదరీనాదం అన్నీ తిరిగాడట' అంది అశ్చర్యంగా చారెడేసి కళ్ళు చెంపల్లో చక్రాల్లా త్రిప్పుతూ.

నాలో నేనే నవ్వుకున్నాను. సాధారణంగా పట్నవాసులంతా పల్లె ప్రజల్ని మొద్దులని, తింగరివాళ్ళని అంటూ, తమ ఔన్నత్యాన్ని చెప్పుకుంటూనే చాటుకుంటారు. కానీ, ఆ పల్లెల్లో ఈ పట్టణ నాగరీకులకు సైతం టోపీలు పెట్టగల ప్రజావంతు లున్నారని తెలుసుకోరు.

ఆ బదరీనాదంనుంచి వూడిపడ్డ సన్యాసి, మా వూరి బైరాగిలని చెబితే, పాపం కమలకు కలిగిన సంతోషం కాస్తా కరిగిపోతుందని వూరుకున్నాను.

* * *

ఆ రోజు రాత్రి ఇప్పటికీ నాకు బాగా జ్ఞాపకం. 'సెన్ అండ్ దాస్' ఆర్థిక శాస్త్రం చదువగా చదువగా మెదడు మొద్దుబారి నట్టయింది. అప్పుడు అల్లసాని వారి మనుచరిత్రలోని వరూధినీ ప్రవరాఖ్యుల సంవాదఘట్టం చదివేసరికి కాస్త రిలీఫ్ కలిగి, హృదయం తేలికపడి, మెదడు పదునుకొచ్చింది.

టేబిల్ మీద అలారం పదకొండు గంటలు చూపిస్తోంది. మరలా తెల్లవారు ఝామున లేచి చదువుకో వచ్చునని నాలుగ్గంటలకు అలారం పెట్టి పడుకున్నాను.

కునుకు పడుతూ పడుతూవుంది. ఇంతలో ఇంట్లో ఏదో గడబిడగా ఉంటే లేచి బయటకొచ్చాను.

# వహాయ బ్రతుకు

భాగ్య నగరంలోవున్న రెండేళ్ళు, కాంతమ్మగారు కమల నా కళ్ళలో మెదులుతూనే వుండేవారు.

చదువు ఐపోయిన తరువాత భీమవరం లోనే నాకు ఉద్యోగం రావడంతో ఎంతో సంబరపడ్డాను.

ఉద్యోగంలో చేరడానికి వచ్చినరోజునే కాంతమ్మగారింటికి వెళ్ళాను. నన్ను చూసిన కాంతమ్మగారి కళ్ళలో కొత్త కాంతిని చూశాను.

'ఎన్నాళ్ళకు వచ్చావు తమ్ముడూ' అంటూ ఆప్యాయత నిండిన కంఠంతో ఆహ్వానించింది.

నా కళ్ళు అటూ యిటూ కమల కోసం వెదుకుతున్నాయి.

యెలావుందో యిప్పుడు ?

పెద్దదై వుంటుంది !

ఇదివరకటిలా నాతో చనువుగా మాట్లాడుతుందా!

'ఇప్పుడేం చేస్తున్నావురా అబ్బాయ్?' అన్న కాంతమ్మగారి ప్రశ్నతో నా ఆలోచనలకు బ్రేకుపడింది.

భీమవరంలో ఉద్యోగం వచ్చిన సంగతి చెప్పాను. ఆవిడ చాలా సంతోష పడింది.

ఎంతకూ కమల కనబడక పోవడంతో, 'కమల ఏం చేస్తోందండి?' అని నేనే అడిగాను.

వాడిపోయిన పుష్పంలా, ఆవిడ వదనం కళ తప్పి కమిలిపోయింది.

'ఏం చెప్పను తమ్ముడూ ఆఖరికి అదికూడా నన్ను అన్యాయంచేసి వెళ్ళిపోయింది.'

'ఏం జరిగిందండి?' అన్నాను ఆశ్చర్యంగా దీర్ఘంగా నిశ్వసించి కాంతమ్మగారు చెప్పడం ప్రారంభించారు—

'సుబ్బారావని ఒక కుర్రాడు వుండేవాడు. బహుశా నీవు చూసేవుంటావు. అప్పుడప్పుడూ వీధి నాటకాలు వేస్తుండేవాడు. వాడితో దీనికి స్నేహం కలిసింది. ఇద్దరికీ ఎలా పరిచయమైందో, ఎప్పుడు పరిచయమైందో నాకే తెలియదు.

అప్పట్నుంచీ దీనికి సినిమాపిచ్చి పట్టుకుంది. ఎప్పుడుచూసినా అదే వాగుడు. సినిమాతారల గురించీ, వాళ్ళకుండేపేరు ప్రఖ్యాతుల గురించీ లెక్కలేకుండా వాళ్ళు సంపాదించే డబ్బుగురించీ, ఇది తలుచుకోని రోజు వుండేదికాదు.

అక్కడకీ నేను ఎన్నోరకాలుగా మందలించాను. ఇక లాభంలేదని, ఏదో ఒక సంబంధం చూసి పెళ్ళిచేసెయ్యాలని నిశ్చయించుకున్నాను. ఇంతలోనే అది ఆ సుబ్బారావుతో కలిసి మెద్రాసు వెళ్ళిపోయింది.' అంటూ చెమర్చిన కళ్ళు పమిటచెంగుతో తుడుచుకుంది.

నా శరీరంలోని నరాలన్నీ తెగిపోయినట్లయింది. గుండెను ఎవరో పిండుతున్నట్టు, నిస్సత్తువనాలో వ్యాపించింది.

ఎంతో ఆనందంగా వచ్చిన నేను హతాశుడయి తిరిగి వెళ్ళాను.

ఆఫీసు పని చూసుకొని — హోటల్లో భోజనంచేసి-సాయంత్రం ఎనిమిది గంటలకు కాంతమ్మగారింటికి చేరుకున్నాను.

ఉన్నట్టుండి ఆకాశంనిండా మబ్బులు కమ్ముకున్నాయి. కొద్దికొద్దిగా వానజల్లు ప్రారంభమయ్యింది.

నేను లోనకు వెళ్ళేసరికి కాంతమ్మగారు, సీతారామలక్ష్మణుల విగ్రహాలముందు కూర్చుని, పాతకాలపు తంబురామీటుతూ—

'బ్రతికినన్నాళ్ళు నీభజను తప్పనుగాని
మరణకాలమునందు మరతునేమొ
నాటికిదియె నీ నామస్మరణజేతు...'

అంటూ పాడుకుంటూవుండగా తంబురా తీగ తెగిపోయింది.

పాట ఆగిపోయింది

ఏవరో క్రొత్తమనిషి విచారంగా నిలబడి వున్నాడు. కాంతమ్మగారు, కమల హృదయ విదారకంగా ఏడుస్తున్నారు. నాకు అయోమయంగా వుంది.

'ఏం జరిగిందండి ?' అని ఆ క్రొత్త మనిషిని అడిగను.

'బుధవారం మార్కెట్టు రోడ్డున, నర్సయ్యగారు లారీక్రింద పడిపోయారు' అన్నాడు నెమ్మదిగా.

ఇంటికి తాళంవేసి, అంతా గబగబా బయటకు వెళ్ళిపోయాం.

నర్సయ్య త్రాగిన మైకంలో లారీ క్రింద పడ్డాడని లారీవాడు ఆపుజేయకుండానే వెళ్ళిపోయాడని, ఆ వచ్చిన మనిషి నాకు దారిలో చెప్పాడు.

ప్రమాదం జరిగినచోటుకు చేరుకున్నాం. అక్కడి దృశ్యం చూడగానే నాకు ఒళ్ళు జలదరించింది—కళ్ళు తిరిగాయి. లారీచక్రాలు పొట్టమీదనుంచి వెళ్ళినట్లున్నాయి. చుట్టూ రక్తపు మడుగు. పేగులన్నీ బయటకొచ్చి అస్తవ్యస్తంగా పడివున్నాయి. భయంకర దృశ్యాలుచూసి తట్టుకోలేని బలహీనత నాలో బాగావుంది. అందుకే వెంటనే స్పృహతప్పి పడిపోయాను.

తరువాత నన్నెలా యింటికి చేర్చారో, ఏం చేశారోకూడా నాకు తెలియదు.

* * *

బి. ఏ. అయిపోయిన తరువాత పై చదువుకు హైదరాబాదు వెళ్ళిపోయాను.

